MUNICIPAL COMMISSIONER AND CHAIRPERSON CONDUCT MEETING ON SWACHA ANDHRA PROGRAMME:





నరసాపురం,
తేది.11-11-2016

## పత్రికా ప్రకటన

నరసాపురం పురపాలక సంఘము నందు "సంపూర్ణ స్వచ్ఛత సంకల్పం" అనే కార్యక్రమాన్ని స్వఛ్ఛాంధ్ర కార్పోరేషన్ వారి ఆధ్వర్యములో ఎ.ఎస్.సి.ఐ., ఇ.వై, యూనివర్సిటి ఆఫ్ చికాగో వారి సహకారముతో ఒక శానిటేషన్ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమములో నరసాపురం, పాలకొల్లు మరియు కొవ్వూరు మునిసిపాలిటీలు పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక కాబడినవి. దీనిలో భాగంగా ఇండ్లలో గల మరుగుదొడ్ల నుండి వచ్చే వ్యర్థాలను శుద్ధి చేయుటకు ఎఫ్.ఎస్.టి.పి (మల వ్యర్థాల శుద్ధి కేంద్రం) నిర్మాణము, కాలువలో వచ్చే మురుగునీటిని స్లూయిస్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్.టి.పి - మురుగు నీటి శుద్ధి కేంద్రం) ద్వారా శుద్ధి చేసి గోదావరిలోనికి విడిచి పెట్టుట మరియు స్కూలు టాయిలెట్స్ మరియు కమ్యూనిటి టాయిలెట్స్‌ను నిర్వహించుటకు నిర్ధేశిత ప్రమాణాలను నెలకొల్పుట దీని యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ఈ ప్రాజెక్టు నిర్వహించుటకు నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చనుంది. సదరు ప్రాజెక్టు యూనిట్ బృందం శుక్రవారం నరసాపురం పట్టణము నందు వివిధ ప్రాంతములను సందర్శించియున్నారు. సదరు కార్యక్రమములో శ్రీ ఎల్.వి.రావు, స్టేట్ ప్రాజెక్టు మేనేజరు వారి బృంద సభ్యులైన శ్రీ ప్రియాంక్, కేథరీన్, శివరామ్, రంజిత్, శ్రీవిద్య, నందిని మరియు లక్ష్మీ ప్రసన్న, మునిసిపల్ ఛైర్‌పర్సన్ శ్రీమతి పసుపులేటి రత్నమాల, మునిసిపల్ కమీషనరు శ్రీ పి.రమేష్, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, అసిస్టెంటు ఇంజనీరు, శానిటరి ఇన్‌స్పెక్టరు మరియు టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లు పాల్గొనియున్నారు.

11/11/16

కమీషనరు,
నరసాపురం పురపాలక సంఘం.